www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

బుధవారం

26 మార్చి 2025

విలేఖరులు కావలెను



కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



- పార్టీ ఫిరాయింపుల వార్షికోత్సవం చేసుకుంటున్నారా?
- విచారణ ఆలస్యం చేసే ఎత్తుగడలు వేయొద్దు

2లో

# అనర్హత విచారణలో జాప్యమెందుకు?

## అత్యున్నత న్యాయ స్థానం

- గత తీర్పుల్లో స్పష్టత లేదు
- స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే అపహాస్యం చేసినట్టే
- ఏప్రిల్ 2కు వాయిదా వేసిన అత్యున్నత ధర్మాసనం
- పిటిషనర్ల తరఫు వాదనలు పూర్తి
- కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ తరఫున వాదనలు వినిపించిన లాయర్లు
- గడువు కావాలని కోరిన ప్రతివాదులు

కలంజ్యోతి, హైదరాబాద్ : పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడానికి అసెంబ్లీ స్పీకర్‌కు ఇంకా ఎంత సమయం కావాలని సుప్రీంకోర్టు మరోసారి అసహనం వ్యక్తంచేసింది. తగిన సమయం అంటే వారి పదవీకాలం ముగిసేవరకా? అని ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ఫిరాయింపులు జరిగి ఏడాది దాటిపోయిందని.. 'ఫిరాయింపు వార్షికోత్సవం' చేసుకుంటున్నారా? అని ఎద్దేవా చేసింది. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ నేతృత్వంలోని ధర్మాసనం వాదనలు విన్నది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు దామ శేషాద్రినాయుడు, సీఏ సుందరం వాదనలు వినిపించారు. తెలంగాణ అసెంబ్లీ నిబంధనల ప్రకారం, అనర్హత పిటిషన్ విచారణార్హతను స్పీకర్ పరిశీలించాలని న్యాయవాదులు తెలిపారు. అర్హత లేకుంటే పిటిషన్‌ను తిరస్కరించాలని, విచారణార్హత ఉంటే స్పీకర్ నోటీసులు జారీ చేయాల్సి ఉంటుందని న్యాయవాదులు తెలిపారు. వాటికి ఫిరాయింపు ఎమ్మెల్యేలు వారంలో సమాధానం ఇవ్వాలని నిబంధనలు చెబుతున్నాయని తెలిపారు. కానీ పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై వేర్వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని చెప్పారు. దాంతో తాము హైకోర్టును ఆశ్రయించామన్నారు. హైకోర్టులో విచారణ జరిపిన ఏకసభ్య ధర్మాసనం.. నాలుగు వారాల్లోగా షెడ్యూల్ ఖరారు చేయాలని తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. అయినా స్పీకర్ కార్యాలయం ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీచేయలేదని పేర్కొన్నారు.

### స్పీకర్‌కు అధికారం ఎందుకు?

10వ షెడ్యూల్ ప్రకారం, ఒక ఎమ్మెల్యే లేదా ఎంపీ తన పార్టీని స్వచ్ఛందంగా వదిలేస్తే లేదా పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా ఓటువేస్తే,వారిపై అనర్హత విధించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది. ఈ అధికారం స్పీకర్‌కు ఇవ్వడానికి కారణం, శాసనసభలో అతను అధ్యక్ష స్థానంలో ఉండటంతోపాటు రాజ్యాంగపరంగా శాసనసభ వ్యవహారాలను నిర్వహించే బాధ్యత ఆయనపై ఉంటుంది. 1992లో కిహోటో హోల్లోహన్ కేసులో సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ చట్టాన్ని సమర్థించింది. స్పీకర్‌ను ఓ ట్రైబ్యునల్‌గా పరిగణించి, అతనిది తుది నిర్ణయమని చెప్పింది.శాసనసభ స్వతంత్రతను కాపాడడంతోపాటు న్యాయవ్యవస్థ జోక్యాన్ని పరిమితం చేసేందుకు ఈ విధంగా రూపొందించారు.




4లో

# దుండిగల్ మున్సిపల్ ప్రక్షాళన ఎప్పుడు?

- అక్రమార్కులకు అండగా అధికారులు
- చైన్ మెన్ లా కనుసన్నల్లో అధికారుల విధులు
- అవుట్ సోర్సింగ్ సిబ్బందిదే ఇష్టా రాజ్యం
- భారీగా సర్కార్ ఖజానాకు గండి



## కొండగట్టుకు పోటెత్తిన భక్తులు

కలంజ్యోతి, మల్యాల : ప్రసిద్ధిగాంచిన కొండగట్టు శ్రీఆంజనేయ స్వామిని వేకువ జామున నుంచే భక్తులు దర్శించుకున్నారు. తలనీలాలు సమర్పించి, కోనేరులో స్నానం ఆచరించి, తడి బట్టలతో స్వామివారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులు బేతాళ స్వామి ఆలయం, రామాలయాలను దర్శించుకుంటూ, తీర్థప్రసాదాలు స్వీకరిస్తూ మొక్కులు చెలించుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.



# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

### మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**కలంజ్యోతి, జగిత్యాల :** నియోజకవర్గంలోని రాయికల్ పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మరమ్మతుల పనులను పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం రాయికల్ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పర్యటించి పట్టణంలోని 3 వార్డులలో నీటి సమస్యను పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. శాశ్వత పరిష్కారంతో పాటు ప్రస్తుతం వేసవికాలం దృశ్య తక్షణమే నీటి సమస్యను తీర్చాలన్నారు. రాష్ట్రంలో పట్టణాలలో కానీ గ్రామాలలో కానీ తాగునీటి సరఫరా అనేది ప్రధానమైనటువంటి బాధ్యత పేర్కొన్నారు. కాగా.. జగిత్యాల నియోజకవర్గం లోని ఫిల్టర్ బెడ్ పనుల మరమ్మతులకు రూ.14 కోట్ల నిధులు కేటాయించినందుకు జీవన్ రెడ్డికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు వైష్ణవి

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన 34వ రాష్ట్రస్థాయి పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయికి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు మండలంలోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పయ్యావుల వైష్ణవి ఎంపికయ్యారు. బీహార్ లో ఈ నెల 27 నుండి 30వరకు ఈ పోటీలు జరగనున్నాయి. ఈ




ఎంపిక పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీఅసోసియేషన్ చైర్మన్ ఆది శ్రీనివాస్, చీఫ్ పాట్రన్ కేకే మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చొప్పదండి ప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపత్ రావు, అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు బొడ్డు రాములు, సెక్రటరీ సింగరపు తిరుపతి, కోశాధికారి దేవత ప్రభాకర్, పీఈటీఏ ప్రెసిడెంట్ అనిల్ గౌడ్, సెక్రటరీ డేవిడ్సన్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్రా శ్రీనివాస్ రెడ్డి, సాన బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్, వ్యాయమ ఉపాధ్యాయుడు మామిడి శ్రీను అభినందనలు తెలియజేశారు. కాగా.. విద్యార్థి ఎంపికకు కృషి చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గాదె స్వప్న, ఉపాధ్యాయులను ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.



# అనర్హత విచారణలో జాప్యమెందుకు?



**ఇంకెంత సమయం కావాలి?**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఒకరు కాంగ్రెస్ తరపున ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారని తెలిపారు. ఈ సమయంలో జస్టిస్ గవాయ్ జోక్యం చేసుకుంటూ.. పార్టీ ఫిరాయింపులపై చర్యలు తీసుకోవడానికి ఎంత సమయం ఉండాలి? మొదటి ఫిర్యాదు నుంచి ఇప్పటివరకు ఎంత సమయం గడిచిందని అడిగారు. దాదాపు ఏడాది గడిచిందని న్యాయవాదులు చెప్పగా.. 'ఫిరాయింపుల వార్షికోత్సవం జరిగిందా?' అని జస్టిస్ గవాయ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. తాము సుప్రీంకోర్టును ఆశ్రయించిన తర్వాత ధర్మాసనం విచారణ జరిపి 'తగిన సమయం అంటే ఎంతకాలం?. వారి పదవీకాలం పూర్తయ్యే వరకా?' అని ప్రశ్నించిందని తెలిపారు. దీంతో ఈ ఏడాది ఫిబ్రవరి 13న స్పీకర్ కార్యాలయం ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేస్తూ.. మూడు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని సూచించిందని తెలిపారు. అయితే స్పీకర్ ఇచ్చిన గడువు ఇప్పటికే ముగిసిందని, ఎమ్మెల్యేల సమాధానాలు ఏమయ్యాయో తమకు తెలియదని న్యాయవాదులు పేర్కొన్నారు.

**కోర్టులు జోక్యం చేసుకోవాలి**

ఇలాంటి కేసుల్లో ముగ్గురు, ఐదుగురు సభ్యుల ధర్మాసనాలు కొన్ని తీర్పులు ఇచ్చాయని, ఐతే.. తగిన సమయం అంటే ఎంతో స్పష్టంగా చెప్పలేదని ధర్మాసనం పేర్కొంది. అలాంటప్పుడు తాము ఉన్నత ధర్మాసనాలు ఇచ్చిన తీర్పులను కాదని ఎలా వెళ్లగలమని ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను ఎలా తిరిగి రాయగలమని వ్యాఖ్యానించింది. దీనిపై అర్యమ సుందరం స్పందిస్తూ.. తగిన సమయం అనే విషయంలో ఒకో కేసులో ఒకో విధంగా నిర్ణయాలు జరిగాయని గుర్తు చేశారు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని అన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన విధుల్లో జోక్యం చేసుకోవాలని తాము కోరడం లేదని చెప్పారు. అయితే రాజ్యాంగం కల్పించిన హకులు, అధికారాలను పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని తెలిపారు. ఒకవేళ అలా జరగడం లేదని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందని గుర్తుచేశారు. అలాంటి సందర్భంలో..రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని షెడ్యూల్ 10 ప్రకారం న్యాయసమీక్ష అధికారం కోర్టులకు ఉందని తెలిపారు. కాబట్టి ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 2వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది. ఆ విచారణలో ప్రతివాదుల వాదనలు వినే అవకాశాలున్నాయి.

**పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్‌దే తుది నిర్ణయం..**

పార్టీ ఫిరాయింపు (డిఫెక్షన్)కేసుల్లో ఎమ్మెల్యేలపై అనర్హత విధించే విషయంలో స్పీకర్‌కు తుది నిర్ణయాధికారం ఉండటం భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (ఆంటీడిఫెక్షన్ లా) ప్రకారం నిర్దేశించబడింది. ఈ చట్టం 1985లో 52వ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చబడింది. దీని ప్రధాన ఉద్దేశం..రాజకీయ స్థిరత్వాన్ని కాపాడటంతోపాటు ఎమ్మెల్యేలు లేదా ఎంపీలు వ్యక్తిగత లాభాల కోసం పార్టీలు మారడాన్ని నిరోధించడం. ఈ సందర్భంలో స్పీకర్‌కు ఎందుకు అధికారం ఇవ్వబడింది. సుప్రీంకోర్టు ఎందుకు నేరుగా చర్యలు తీసుకోలేకపోతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**సుప్రీంకోర్టు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతుంది?**

సుప్రీంకోర్టు లేదా హైకోర్టులు నేరుగా అనర్హత విధించ లేవు. ఎందుకంటే.. కిహోటో హోల్లోహన్ తీర్పు అనుసరించి..స్పీకర్ నిర్ణయం తీసుకునే వరకు న్యాయ సమీక్ష సాధ్యం కాదు. స్పీకర్ నిర్ణయం తీసుకున్న అనంతరం..అది చట్టవిరుద్ధంగా, అసమంజసంగా, లేదా సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉంటే కోర్టులు జోక్యం చేసుకుంటాయి. ఆధారాలు ఉన్నప్పటికీ, స్పీకర్ చర్య తీసుకోకపోతే, కోర్టు అతన్ని నిర్దిష్ట సమయంలో నిర్ణయం తీసుకోమని ఆదేశించవచ్చును. ఇంకా సోదాహరణగా వివరించాలంటే.. (ఉదా: కిషం మేఘచంద్ర సింగ్ కేసు, 2020లో 3 నెలల్లో నిర్ణయం తీసుకోమని సుప్రీం ఆదేశించింది). కానీ అనర్హత విధించే అధికారం కోర్టుకు లేదు, అది స్పీకర్ హక్కు మాత్రమే.

**ఆధారాలున్నా స్పీకర్ ఆలస్యం ఎందుకు?**

కొన్ని సందర్భాల్లో, స్పీకర్ తన రాజకీయ పార్టీకి విధేయంగా ఉండటం వల్ల లేదా రాజకీయ ఒత్తిళ్ల వల్ల నిర్ణయాన్ని ఆలస్యం చేస్తారు. పదవ షెడ్యూల్‌లో స్పీకర్ నిర్ణయానికి సమయ పరిమితి నిర్దేశించబడలేదు, దీన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉంది.

# చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు

## జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :**

చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేసి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో డి ఆర్ డి ఓ , రెవెన్యూ , ట్రాన్స్పోర్ట్ , అధికారులు మిల్లర్ల అసోసియేషన్,అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి యాసంగి ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై రివ్యూ నిర్వహించారు. కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన కృషి చేయాలలని ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం సిద్దంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. యాసంగి మార్కెటింగ్ సీజన్ లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలుకు సన్నద్ధం కావాలని అన్నారు. యాసంగి మార్కెటింగ్ సీజన్ 202425 లో ఎటువంటి ఇబ్బందులు



లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో 5.50 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, దీనికి తగ్గట్టుగానే అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో మొత్తం 424 వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో ఐకెపి ద్వారా 132 కేంద్రాలు,పిఎసిఎసి ద్వారా 291 కేంద్రాలు మెప్మా ద్వారా 1 కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్, తేమ యంత్రాలు, క్లీనింగ్ మిషన్లు వెయింగ్ యంత్రాలు గన్ని బ్యాగులు మొదలకు సామాగ్రి అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సామగ్రి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పంట కోతలు జరిగేటప్పుడు హార్వెస్టర్లతో కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలని అన్నారు . రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాలు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవికాలం నేపథ్యంలో ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ,అదనపు కలెక్టర్ బి.ఎస్ లత జిల్లా డీఎం మార్కెటింగ్ అధికారి, జితేందర్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం మిల్లింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

## అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత

**కలంజ్యోతి, జగిత్యాల :**

మిల్లర్లు వారి కేటాయించిన ధాన్యం మిల్లింగ్ వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారు. జిల్లాలోని బుగ్గారం, ధర్మపురి మండలాల పరిధిలోని పలు ధాన్యం మిల్లింగ్ ఇండస్ట్రీలను అడిషనల్ కలెక్టర్ మంగళవారం సందర్శించారు. మిల్లింగ్ పాయింట్లు, రికార్డులను తనిఖీ చేశారు. కేటాయించిన ధాన్యం, మిల్లింగ్ పూర్తయిన ధాన్యానికి సంబంధించిన వివరాలను మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రారంభించే సమయం కూడా ఆసన్నమవుతున్నందున వానాకాలం ధాన్యం మిల్లింగ్ సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. అనంతరం చిన్నాపూర్ గ్రామంలోని నర్సరీని సందర్శించారు. తిమ్మాపూర్ గ్రామ పంచాయతీని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఎల్ ఆర్ ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అవగాహన కల్పించి ఈనెల 31 లోపు ఫీజు చెల్లించేలా చూడాలని పంచాయతీ అధికారులకి సూచించారు. ఇప్పటి వరకు పూర్తయిన ఎల్ఆర్ఎస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.





# భజన మండలి సభ్యులకు దుస్తులు అందజేత

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన సరస్వతి భజన మండలి సభ్యులకు ప్రముఖ పురోహితులు శ్రీగంగాధర క్షేత్ర వ్యవస్థాపకుడు మూగు నాగరాజుశర్మ ఏకరూప దుస్తులను అందజేశారు. భజన మండలికి చెందిన 13 మంది సభ్యులకు దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో సరస్వతి భజన మండలి సభ్యులు వికృతి రవి, గరిక లక్ష్మణ్ పాల్గొన్నారు.



## రంజాన్ మాసం భిన్నత్వంలో

# ఏకత్వానికి ప్రతీక

**కలంజ్యోతి జగిత్యాల:** భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇఫ్తార్ విందుల వంటి కార్యక్రమాలు సామాజిక సమైక్యతకు మార్గదర్శకంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్, జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ముఖ్య అతిథిగా హాజరై, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర మాసం సమాజంలో ఒకరినొకరు గౌరవించుకునే స్ఫూర్తిని, సహనం, సహాయసహకారాలను పెంపొందించే గొప్ప సమయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత , ఆర్డీవో శ్రీనివాస్ , కలెక్టరేట్ పరిపాలన అధికారి హకీమ్, టీఆర్ఈఎస్ఏ అధ్యక్షుడు ఎండి వకీల్, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి వివిధ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు మరియు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# భక్త మార్కండేయుడికి పంచముఖి నాగాభరణం

**కలం జ్యోతి, మల్యాల :** కొత్తపేటలోని శ్రీభక్త మార్కండేయ దేవాలయానికి బాలే మమతశ్రీనివాస్ దంపతులు మంగళవారం పంచముఖా నాగ భరణం (కిరీటం ) బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణకాంత్ శివలింగానికి అభిషేకం చేసి వేదమంత్రోచ్చారణలతో నాగభరణం అలంకరించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ దీక్ష స్వాములు మ్యాన గణేష్, మ్యాక శ్రీధర్, వడ్లకొండ సురేష్ , శ్రీనివాస్, గోపి, గణేష్, నాగరాజు, అంజన్న, నర్సింగ్ , గంగాచారి, పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

4 కలంజ్యోతి
బుధవారం 26.03.2025 General News



## అంబేద్కర్ సర్కిల్ ను జంక్షన్‌గా మార్చాలి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్తూపం ప్రాంతాన్ని జంక్షన్ చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ముల్కనూర్ లో అఖిలపక్ష దళిత సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సిద్దిపేట ఎల్కతుర్తి నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా, ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్తూపం రోడ్డు వెడల్పులో భాగంగా మరో చోట పెట్టడానికి అధికారులు నిర్ణయించారు. విషయం తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు జంక్షన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ తో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామన్నారు. సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, తూముల సదానందం, ద్యాగల సారయ్య, కండె సుధాకర్, మాడుగుల అశోక్, రేణికుంట్ల భిక్షపతి, మాట్లవెంకటస్వామి, మండల సురేందర్, అప్పని భిక్షపతి, మాడుగుల బాబు, బొల్లంపల్లి రాజ్ కుమార్, ఏల్పూరి ప్రేమ్ రాజ్, ఆశీర్వాదం తాళ్లపల్లి ఐలయ్య, అంబాల చక్రపాణి, తాడూరు చిరంజీవి, ప్రభాస్, ఎర్ర కార్తీక్, మాడుగుల సంపత్ కుమార్, కొమ్ముల రాజు, సుర రవి, రేణికుంట్ల ప్రసాద్, కొమ్ముల రాజు, నాగిళ్ల చందర్, మాడుగుల స్వామి, సుర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ రిజర్వేషన్ ప్రకటించిన సీఎంకు ధన్యవాదాలు

**కలంజ్యోతి, జగిత్యాల :** సారంగాపూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి ఎస్సీ రిజర్వేషన్లను అసెంబ్లీలో ప్రకటించడం వాటికి చట్టం చట్టబద్ధత కల్పించడం అభినందనీయమని తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పూడూరి శోభన్ ప్రధాన కార్యదర్శి సాతరాజు లక్ష్మీరాజ్యం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీట్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల నెరవేయడం వల్ల దళితుల భవిష్యత్తు బాగుపడుతుందని దీంతో ప్రభుత్వానికి ఎప్పటికీ మేము రుణపడి ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో తిరుపెల్లి రాజయ్య, నవదీప్ బదనపల్లి శంకర్, నలువాల బుజ్జయ్య. ప్రవీణ్,నితిన్, శాతరాజు ధర్మయ్య, రాజయ్య ఆదిత్య నవదీప్ మల్లేష్ కళ్యాణ్ పాల్గొన్నారు.

- అక్రమార్కులకు అండగా అధికారులు
- చైన్ మెన్ లా కనుసన్నల్లో అధికారుల విధులు
- అవుట్ సోర్సింగ్ సిబ్బందిదే ఇష్టా రాజ్యం
- ప్రభుత్వ ప్రతిష్ట వారికి పట్టదు
- భారీగా సర్కార్




# దుండిగల్ మున్సిపల్ ప్రక్షాళన ఎప్పుడు?



**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** అవినీతికి ఆజ్యం పోస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ దర్జాగా జేబులు నింపుకుంటున్న 27 మంది న్యాక్ ఇంజినీర్లను, అవుట్ సోర్సింగ్ లో పని చేస్తున్నవారిని సస్పెండ్ చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ సంచలన నిర్ణయం తీసుకున్నది. ఈ తరుణంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు అవుట్ సోర్సింగ్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులపై ఏమైనా చర్యలు ఉంటాయా? అని సర్వత్రా చర్చ జరగుతున్నది. చేసేది అవుట్ సోర్సింగ్ ఉద్యోగమే అయినా మున్సిపల్ కార్యాలయాన్ని తమ జాగిర్ గా మార్చుకున్నారు కొందరు ప్రబుద్ధులు. పలువురు ఖద్దరు నేతల అండతో ఉన్నతస్థాయి అధికారులను సైతం తమ మాటలతో, చేతలతో శాషిస్తున్నారు. ఈ క్రమంలో అక్రమార్కులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారా? లేదా చూసిచూడనట్టు వదిలేస్తారా? అని దుండిగల్ మున్సిపాలిటీ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు.

### అక్రమార్కులపై చర్యలు ఉంటాయా?

కొందరు అవుట్ సోర్సింగ్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారుల పని తీరుతో అవినీతికి కేరాఫ్ గా దుండిగల్ మున్సిపల్ మారిందని ఈ ప్రాంత ప్రజలు విమర్శిస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని బౌరంపేట్, మల్లంపేట్, గండి మైసమ్మ ప్రాంతాల్లో అనుమతి లేని అక్రమ షెడ్ లు, బహుళ అంతస్థుల భవనాలు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నా అధికారులు ఏ ఒక్క అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోవడం ప్రజా విమర్శలకు ఊతం ఇస్తున్నది. ప్రభుత్వ ఆదాయన్ని పెంచేలా, ప్రతి ఒక్క నిర్మాణదారుడు నిబంధనలను అనుసరించి అనుమతి పొందేలా చూడాలని స్వయంగా ప్రభుత్వ పెద్దలు పలుమార్లు చెబుతున్నా.. దుండిగల్ మున్సిపాలిటీ అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా చైన్ మెన్ల కనుసన్నల్లో పని చేస్తున్నారని వినికిడి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు, ప్రభుత్వ పెద్దలు దుండిగల్ మున్సిపల్ కార్యాలయంపై దృష్టి సారించి అక్రమార్కుల భరతం పట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### చైన్ మెన్ లా? వసూల్ రాజాలా?

చేసేది అవుట్ సోర్సింగ్ లో చిరు ఉద్యోగమే అయినా మున్సిపల్ ప్రాంతం మొత్తం టౌన్ ప్లానింగ్ విభాగం చైన్ మెన్ల గుప్పిట్లో ఉందన్నది వాస్తవం. కార్యాలయంలో అక్రమ నిర్మాణాలకు అనధికారిక అనుమతులు పొందాలన్నా, తూతూ మంత్రంగా అక్రమ నిర్మాణాలకు ఒకటి, అర నోటీసులిచ్చి ఆమ్యామ్యాలు అందుకోవడంలోనైనా, ఆ అక్రమ వసూళ్లను సమంగా ఎవరి వాటాలు వారికి పంచడంలోనైనా కొందరు చైన్ మెన్లు ఆరితెరారని స్థానికులు భాహటంగా చర్చించుకుంటున్నారు!

## కొండగట్టులో శానిటేషన్ పై సమీక్ష

**కలంజ్యోతి, మల్యాల :** కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ఆలయ ఈవో శ్రీకాంత్ రావు సమక్షంలో జిల్లా పంచాయతీ అధికారి మన్మోహన్ శానిటేషన్ సమీక్ష నిర్వహించారు. రానున్న చిన్న జయంతి ఉత్సవాలపై సందర్భంగా తీసుకోవల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ స్వాతి, ఎంపీఓ ప్రవీణ్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



కలంజ్యోతి 5
బుధవారం 26.03.2025 General News

# అభివృద్ధి పనులు వేగవతంగా పూర్తి చేయాలి

**జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్**




**కలంజ్యోతి, జగిత్యాల :** నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులు వేగవతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ గ్రౌండింగ్ పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేసేలా బీర్పూర్, సారంగాపూర్ మండలాల్లో విస్తృతంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరిశీలించారు. మంగళవారం బీర్పూర్ మండల కేంద్రంలోని పీహెచ్ హెల్త్ సబ్ సెంటర్,బీర్పూర్ మండలం చిత్రవేణి గూడెం గ్రామంలో ఇదిరమ్మ ఇండ్లు, తాళ్ళ ధర్మారం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ,కొల్వాయి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్,సారంగాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లి హెల్త్ సబ్ సెంటర్ పలు నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. బీర్పూర్ మండల కేంద్రంలో 1 కోటి 43 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ మరియు తాళ్ల ధర్మారం గ్రామంలో 20 లక్షల వ్యయంతో సబ్ సెంటర్ మరియు కొల్వాయి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ 20 లక్షల వ్యయంతో మరియు సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లిలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పలు నిర్మాణ దశలో ఉన్న పనుల పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు. సారంగాపూర్ మండలంలో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ రెండు నెలల లోపు పూర్తి చేయాలని అలాగే తాళ్ల ధర్మారంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను ఏప్రిల్ నెల చివరి వరకు పూర్తిచేయాలని అన్నారు. మరియు కొల్వాయి గ్రామం సబ్ సెంటర్ పనులను 20 రోజుల్లో లోపు పూర్తిచేయాలని లక్ష్మీదేవి పల్లిలోని గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను ఏప్రిల్ నెల చివరి నాటికి నిర్మాణం పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం బీర్పూర్ మండలం చిత్రవేణి గూడెం గ్రామంలోని పలు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ స్థలాల పనుల పురోగతిని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం మాత్రమే నిర్మించుకోవాలని నిర్మించుకున్న వారికి మాత్రమే దశలవారీగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఇండ్ల నిర్మాణ దశలో ఉన్న పనుల వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట డిపిఓ మధన్ మోహన్, డిఈ మిలిందు హౌసింగ్ డిఈ, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మహిళలకు భద్రత కల్పించాలి

**మాజీ జిల్లా జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**

**కలంజ్యోతి, జగిత్యాల :** హైదరాబాద్ ఎంఎంటీఎస్ ట్రైన్‌లో యువతిపై లైంగికదాడి యత్నం ఘటన మనసు కలిసి వేసిందని, రాష్ట్రంలో అందాల పోటీలు కాదు. మహిళలకు భద్రత కల్పించాలన్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ ఎంఎంటీఎస్ ట్రైన్‌లో యువతిపై అత్యాచారయత్నం ఘటనపై జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని బస్సులో , ట్రైన్‌లో కూడా మహిళలకు రక్షణ చర్యలు భద్రత కరువైందని పేర్కొన్నారు. తెలంగాణలో మహిళలపై అత్యాచారం కేసులు, క్రైమ్ రేట్ 22 శాతం పెరిగాయి.. మహిళల భద్రతపై రాష్ట్ర పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో మహిళల భద్రత కోసంషీ టీంలు వంటివి ఏర్పాటు చేశారనిన్నారు నేడు షి టీం లు ఉన్నాయా లేవా అనేది ప్రజలు చర్చించుకుం టున్నారని ఆరోపణలు చేశారు. మహిళల్ని చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కోటి మహిళల్ని కోటీశ్వరులు ఎలా చేస్తుందన్నారు.



## శతాధిక వృద్ధ పెన్షనర్ కు సన్మానం

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ ట్రెజరీ పరిధిలోని నిర్మల్ జిల్లా కేంద్రంలో వందేళ్ల రెండు మాసాలు పూర్తి చేసుకున్న భాగీరథబాయిని నిర్మల్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఎంసీ లింగన్న, సంఘ బాధ్యులు ఘనంగా సన్మానించారు. శతాధిక వృద్ధురాలు అయిన భాగీరథబాయి ఇంటికి వెళ్లి వారిని చీర సారె లతో సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శతాధిక వృద్ధులైన పెన్షనర్లు దాదాపు 23 మంది ఉన్నారన్నారు.

## పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి

**టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్**

**కలం జ్యోతి, జగిత్యాల :** సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే,ఆయన సతీమణి సావిత్రీ భాయి పూలే లకు భారతరత్న ప్రకటించాలని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కేంద్ రప్రభుత్వంను డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన బీసీ జేఏసీ భవన్ లో విలేకరులతో మాట్లాడారు. మహాత్మా బిరుదు దేశంలో అన్నింటికన్నా చాలా గొప్పదన్నారు. దీనికి దేశ వ్యాప్తంగా ప్రజలు పూలే, గాంధీజీకి మాత్రమే ఇచ్చారన్నారు. పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలని మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని, అలాగే తెలంగాణ అసెంబ్లీలో సైతం ఏకగ్రీవంగా పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేయాలని కోరారు. ఈ మేరకు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్, జిల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్, కార్యదర్శి ములస్తం శివప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాశ్ రావు, మారిశెట్టి అశోక్, కస్తూరి శ్రీమంజరి, సింగం పద్మ, పుప్పాల సత్యనారాయణ, పుప్పాల నర్సింగ రావు, తదితరులు పాల్గొన్నారు.

# టన్నెల్‌లో మరో మృతదేహం

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం లభ్యమైంది. లోకో ట్రాక్ సమీపంలో మృతదేహం ఉన్నట్లు రెస్క్యూ బృందం గుర్తించింది. కన్వేయర్ బెల్ట్ కు 50 మీటర్ల దూరంలో ఒక కాలు కనిపించిందని.. దుర్వాసన వస్తున్నట్లు సమాచారం. లోకో ట్రైన్ శిథిలాల కింద డెడ్‌బాడీని గుర్తించిన రెస్క్యూ బృందాలు.. తవ్వకాలు చేపడుతున్నాయి. ఘటన స్థలం నుంచి మృత దేహాన్ని లోకో ట్రైన్ ద్వారా బయటకి తీసుకురానున్నారు. అయితే మృతదేహం ఎవరిదనేది



తేలాల్సి ఉన్నది. టీబీఎం మిషన్ వద్ద పనిచేసే ఇంజినీర్ గా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శిథిలాలను గ్యాస్ కట్టర్‌తో తొలగిస్తున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పైకప్పు కూలిపోయి నెల రోజులకు పైగా గడిచినా.. ప్రమాదంలో మరణించిన ఎనిమిది మంది కార్మికులలో ఏడుగురి మృతదేహాలను వెలికితీయడానికి సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నది. ఫిబ్రవరి 22న ఈ ప్రమాదం జరిగింది. 8 మంది లోపల చిక్కుకుపోగా.. ఇప్పటి వరకు ఒక మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. మంగళవారం మరో మృతదేహాన్ని రెస్క్యూ బృందం గుర్తించింది. కూలిన రాళ్లు, టీబీఎం విడి భాగాలను ప్లాస్మా కట్టర్‌తో కట్ చేసి బయటకి తెస్తున్నారు. మట్టి, రాళ్ల దిబ్బలు, బురద పూడిక, ఉబికి వస్తున్న నీటిని



వాటర్ జెట్ల ద్వారా బయటికి పంపిస్తున్నారు. సంక్లిష్ట పరిస్థితుల్లో ఎస్ఎల్‌బీసీ ఇన్‌లెట్ నుంచి ప్రమాదం జరిగిన 14 కిలోమీటరు వద్ద గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా మారింది. ఈ క్రమంలో విద్యుత్, వెంటిలేషన్ పనులను పునరుద్ధరిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 30 మీటర్లు అత్యంత ప్రమాద జోన్‌గా అధికారులు గుర్తించారు.



## పాత్రకు న్యాయం చేశా

'ది కేరళ స్టోరీ' కాంబినేషన్ రిపీట్ చేస్తూ దర్శక నిర్మాతలు సుదీప్తోసేన్, విపుల్ అమృత్‌లాల్ షా తెరకెక్కించిన చిత్రం 'బస్తర్: ది నక్సల్ స్టోరీ'. ఆదా శర్మ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయి విజయాన్ని అందుకోలేకపోయింది. తాజాగా ఈ పరాజయం గురించి ఆదా శర్మ మాట్లాడింది. 'హిట్ సినిమాలో నటించడం కంటే మంచి సినిమాలో నటించడాన్ని ఎక్కువ ఎంజాయ్ చేస్తా. నా పాత్రకు వందశాతం న్యాయం చేశానా, లేదా అనేది మాత్రమే ఆలోచిస్తా. ఒక సినిమా హిట్ అవ్వడానికి. ఫ్లాప్ అవ్వడానికి రకరకాల కారణాలుంటాయి. వాటి గురించి నేను పట్టించుకోను. నా సినిమా ఎంత వసూలు చేసింది, అనే విషయాన్ని కూడా నేను పట్టించుకోను. నంబర్ల గురించి ఆలోచిస్తే పాత్రపై దృష్టి పెట్టలేం. 'ది కేరళ స్టోరీ' చేస్తున్నప్పుడు అది ఇంత హిట్ అవుతుందని ఊహించి నేను చేయలేదు. కానీ అలా జరిగిపోయింది. లేడీ ఓరియెంటెడ్ మూవీ అయినప్పటికీ రూ.778కోట్లు రాబట్టింది. 'బస్తర్' రిజల్ట్ ఇలా ఉంటుందని అనుకోలేదు. కానీ అలా జరిగిపోయింది.. దట్సాల్.' అని ఆదా శర్మ తెలిపింది.

